REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



పాలకులు అవినీతి పరుడైతే..

నీతిమంతులు జైలు పాలవుతారు

- ఫిడేల్ కాస్ట్రో

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 2 | సంచిక : 73 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 18-11-2023 | పేజీలు : 4

### ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధంలో

# పౌరుల మృతి బాధాకరం

**- ప్రధాని మోడీ**



**ఢిల్లీ, నవంబర్ 17 :** ఇజ్రాయెల్ సైన్యం, హమాస్ మిలిటెంట్ల మధ్య సాగుతున్న భీకర పోరులో వేలాది మంది మృత్యువాతపడుతున్నారు. హమాస్ దాడులకు ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ కురిపిస్తున్న బాంబులు, వైమానిక దాడులతో ఆ ప్రాంతంలోని సామన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా.. అభంశుభం తెలియని చిన్న పిల్లలు, మహిళలు బలి అవుతున్నారు. ఈ క్రమంలో ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోడాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఖండించారు. ఈ ఏడాది రెండోవసారి జరుగుతున్న 'వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్' సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నన్నారు. భారత్ సారథ్యంలో జరగుతున్న ఈ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు గ్లోబల్ సౌత్ మధ్య ఐక్యత, సహకరం అత్యవసరమని పేర్కొన్నారు. హింస, ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమని మరోసారి మోదీ స్పష్టం చేశారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులను కూడా ప్రధాని ఖండించారు. ఇరు దేశాల మధ్య వివాద పరిష్కారానికి సంయమనం పాటించాలని కోరారు. యుద్ధం ఆపేసి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. 'అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో హమాస్ జరిగిన ఉగ్రవాద దాడిని భారత్ ఖండించింది. పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ భారత్ సంయమనం పాటించింది. చర్చలు, దౌత్యా మార్గాల ద్వారానే సమస్యను పరిష్కరించేందుకు భారత్ ప్రాధాన్యత ఇస్తుంది. ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరిగిన ఘర్షణలో పౌరుల మరణాలను కూడా మేము తీవ్రంగా ఖండిస్తున్నా. పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో మాట్లాడిన అనంతరం పాలస్తీనా ప్రజలకు మానవతా సహాయాన్ని కూడా పంపాము. గ్లోబల్ సౌత్‌లోని దేశాలు ప్రపంచ ప్రయోజనాల కోసం ఏకం కావాల్సిన సమయం ఇది' అని మోదీ పేర్కొన్నారు. కాగా గ్లోబల్ సౌత్ అనేది ప్రధానంగా ఆసియా, ఆఫ్రికా దక్షిణ అమెరికాలోని దేశాల సమాహారాన్ని సూచిస్తుంది. ఇది 21వ దశాబ్దంలో మారుతున్న ప్రపంచాన్ని ప్రతిబింబించే ప్రత్యేకమైన వేదిక. ఇందులో వందకు పైగా దేశాలున్నాయి. కలిసికట్టుగా.. అందరి అభివృద్ధి కోసం.. అందరి నమ్మకంతో" అనే థీమ్‌తో ఈసారి గ్లోబల్ సౌత్ సదస్సు జరుగుతోంది. ఇక హమాస్, ఇజ్రాయెల్ యుద్ధంలో ఇప్పటి వరకు 1200 మంది ఇజ్రాయెల్‌లు మరణించారు.మరోవైపు ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 11,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణఋూలు కోల్పోయారు. ఇదిలా ఉండగా గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన అల్-షిఫా కింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఇజ్రాయెల్‌సైన్యం ప్రకటించింది. దీనికి సబంధించిన ఫొటోలు, వీడియోలను శుక్రవారం విడుదల చేసింది. 'ఆస్పత్రిలోని హమాస్ సొరంగం నెట్‌వర్క్‌ను గుర్తించామంటూ ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది.

**వ్యవస్థకు పెను ముప్పు ఉంది**

**డీప్ ఫేక్ వీడియోల విజృంభణపై ప్రధాని మోదీ స్పందన**

ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో డీప్ ఫేక్ వీడియోలు విస్తృతంగా దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా సినీ తారల అభ్యంతరకర దృశ్యాలతో ఉన్న డీప్ ఫేక్ వీడియోలు కలకలం రేపుతున్నాయి. వేరొకరి ముఖాల స్థానంలో రష్మిక మందన్న, కాజోల్ వంటి తారల ముఖాలను మార్ఫింగ్ చేసి రూపొందిస్తున్న ఈ వీడియోలు నిజమైనవే అని భ్రమించేలా ఉంటున్నాయి. అంతెందుకు, ప్రధాని మోదీ ఓ పాట పాడినట్టు డీప్ ఫేక్ వీడియో రూపొందించడం ఇదెంతటి తీవ్రమైన సమస్యో చెబుతోంది. ఇలాంటి వీడియోలపై సర్వత్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. డీప్ ఫేక్ వీడియోలు మన వ్యవస్థకు పెను ముప్పుగా పరిణమిస్తున్నాయని, సమాజంలో గందరగోళానికి దారితీస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు.

మిగతా 2లో..

## అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్‌లో మార్పులు



**హైదరాబాద్, నవంబర్ 17 :** కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నాయి. శుక్రవారం రాత్రికే హైదరాబాద్‌కు అమిత్ షా రావాల్సి ఉంది. కొన్ని కారణాల రీత్యా అమిత్ షా శనివారం మధ్యహ్నం 12గంటలకు హైదరాబాద్‌కు రానున్నారు. బేగంపేట్ నుంచి నేరుగా గద్వాల సభకు అమిత్ షా వెళ్లి ప్రసంగిస్తారు. తర్వాత నల్లగొండ, వరంగల్ జిల్లాలో షా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. తర్వాత హైదరాబాద్‌కు అమిత్ షా వచ్చి బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేయనున్నారు. అనంతరం సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితితో పాటు అన్ని అనుబంధ విభాగాలతో నిర్వహించే జాతీయ సమావేశానికి అమిత్ షా హాజరవుతారు. ఈ భేటీ ముగిశాక అక్కడి నుంచి ఆయన నేరుగా అహ్మదాబాద్‌కు షా వెళ్తారు.

## మీడియాపై విరుచుకుపడ్డ అంబటి రాంబాబు

**రేణిగుంట, నవంబర్ 17 (జనస్వరం) :** ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు శుక్రవారం విజయవాడ నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. మీడియా వారు మాట్లాడలని కొరగ మీడియా వారిని పక్కకు నెట్టేసిన పర్సనల్ సెక్యూరిటీ సిబ్బంది నెట్టడం సరి కాదని పలు జర్నలిస్టులు అడగగా తోస్తే ఏమైంది తోయించుకో పక్కకు పోవాలి... అంటూ అంబటి రాంబాబు వ్యంగంగా సమాధానం ఇచ్చారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరారు.

## అవమాన భారంతో సొంతగూటికి వెళ్లిన ఆజాద్

2లో..

## నియంతృత్వ పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారు

- **ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారు.. ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు**
- **రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తు నిర్ణయం**
- **ప్రజా సమస్యలపై కలసి పోరాడుదాం**
- **ఉమ్మడి ప్రణాళికను ప్రజల్లోకి తీసుకువెళ్దాం**
- **రోడ్ల దుస్థితిపై రేపు ఎల్లుండి ఉమ్మడి కార్యచరణ**
- **డిజిటల్ క్యాంపెయిన్ తో రాష్ట్ర రోడ్ల పరిస్థితి ప్రపంచానికి తెలియచేద్దాం**
- **తెనాలి నియోజకవర్గంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**



**తెనాలి, నవంబర్ 16 (జనస్వరం) :** ప్రశాంతంగా ఉండే రాష్ట్రానికి బెదిరింపులు, దౌర్జన్యాలతో కూడిన నియంతృత్వాన్ని పరిచయం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వ సొంతమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. నియంత తరహాలో ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశాడు.. ప్రతిపక్ష నాయకుల్ని గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇంతలా ఇబ్బందిపెట్టలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసమే పవన్ కళ్యాణ్ ప్రతిపక్ష ఓటు చీలనివ్వబోమని చెప్పారు. మనందరి భవిష్యత్తు కోసమే కలసి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల కోసం నిజాయతీగా నిలబడదాం.. విలువలతో కూడిన రాజకీయాలు చేద్దాం.. మంచి రాజకీయ వ్యవస్థను నిలబెడదామన్నారు. గ్రామ స్థాయి నుంచి జనసేన - టీడీపీ శ్రేణులు కలసి పని చేసి పూర్వ వైభవం తీసుకువద్దామని పిలుపునిచ్చారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు రోడ్ల దుస్థితిపై నిర్వహించే డిజిటల్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం తెనాలి నియోజకవర్గం, గుడివాడ గ్రామంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలసి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఉమ్మడి ప్రణాళికను వివరిస్తూ.. గ్యారెంటీ కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఎన్నికలప్పుడు ముద్దులు పెట్టుకుంటూ ఇంటింటికీ తిరిగి వాగ్దానాలు ఇచ్చిన నాయకులు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ప్రజల్ని మోసం చేశారు. అలాంటి పరిస్థితుల్లో జనసేన - తెలుగుదేశం పార్టీలు ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చ విధంగా రూపొందించిన అంశాలను ప్రజలకు వివరించేందుకు వచ్చాం. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నియంతలా వ్యవహరిస్తున్నారు. కేసులు, దౌర్జన్యాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారు. బటన్లు నొక్కుతూ సంక్షేమం చేసేస్తున్నామని చెబుతూ ప్రజల్ని వంచిస్తున్నారు.

మిగతా 2లో..




## ఏపీలో కుంభకోణాలపై.. కేంద్రం కన్ను

**నెల్లూరు, నవంబర్ 17 :** రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులన్నీ కేంద్రం నిధులతోనే ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఏపీ రోడ్లపై సోషల్ మీడియాలో జోకులు వేసుకుంటున్నారని తెలిపారు. రైతులను వైసీపీ ప్రభుత్వం పట్టించు కోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కక్షపూరిత, విధ్వంస రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రత్యేక దృష్టి పెట్టిందని వెల్లడించారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళతా యని పురందేశ్వరి స్పష్టం చేశారు.


## జగన్-కరవు కవల పిల్లలు

- **జగన్ ఎక్కడుంటే కరవు అక్కడుంటుంది**
- **రైతులను నిర్లక్ష్యం చేసిన జగన్ పనైపోయింది**
- **ఐరన్ లెగ్ జగన్‌ను రాష్ట్రమంతా ద్వేషిస్తోంది**
- **ట్వీటర్ (ఎక్స్) లో నారా లోకేశ్ వ్యంగ్యం**



**అమరావతి, నవంబర్ 17 :** ఏపీ సీఎం జగన్ పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్-కరవు కవల పిల్లలు అని వ్యాఖ్యా నించారు. జగన్ ఎక్కడుంటే కరవు అక్కడుంటుందని ఎద్దేవా చేశారు. రైతులను నిర్లక్ష్యం చేసిన జగన్ పనైపోయిందని స్పష్టం చేశా రు. ఐరన్ లెగ్ జగన్ ను రాష్ట్రమంతా ద్వేషిస్తోందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. కాగా, విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.1,650 కోట్లు తక్షణమే విడుదల చేయాలంటూ నారా లోకేశ్ సీఎం జగన్ కు లేఖ రాశారు. ఫీజు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు అని స్పష్టం చేశారు. అంతేకాదు, కాలేజీలు పరీక్షలు నిర్వ హించకుండా విద్యార్థులను ఇబ్బం దులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. విద్యాసంవత్సరం పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని వెల్లడించారు. ఇప్పుడు కొత్తగా విద్యార్థి-తల్లి జాయి ంట్ అకౌంట్ అంటూ మెలికపెట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని లోకేశ్ తన లేఖలో పేర్కొన్నారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 18 నవంబర్ 2023,

తిథి : బహుళ పంచమి (ఉ.09:19 వరకు)

నక్షత్రం : పూ,షాడ (తె.01:18వ.కు), ఉ,షాడ (19తా తె.00:07వ.కు)

బ్రహ్మముహూర్తం : తె 4:50 నుండి తె. 5:39 వరకు,

రాహుకాలం : ఉ.09:14 నుండి ఉ.10:38 వరకు,

యమగండం : మ.01:25 నుండి మ.02:49

వర్జ్యకాలం : ఉ.08:55ల ఉ.10:38, 19తా తె.03:55ల తె.05:37

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 18 నవంబర్ 2023

ఫజర్ : తెల్లవారుజామున గం. 5:08

సూర్యోదయం : ఉదయం గం. 6:22

జొహర్ : మధ్యాహ్నం గం. 12:02

అసర్ : సాయంత్రం గం. 3:16

మఘ్రిబ్ : సాయంత్రం గం. 5:40

ఇష : రాత్రి గం. 6:56

**జన స్వరం**

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్

ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్

జనస్వరం మీడియా

# నేరాలకు చిరునామా!

## ఎడిటోరియల్

- రాష్ట్రంలో విచ్చల విడిగా గంజాయి వాడకం
- అంతకంతకు పెరుగుతున్న అరాచకాలు
- విద్యాసంస్థల్లోనూ విష సంస్కృతి
- చోద్యం చూస్తున్న పోలీసులు
- పట్టించుకోని జగన్ ప్రభుత్వం
- క్షీణించిన శాంతి భద్రతలు



గంజాయి...
వాడేవారి విచక్షణను అణగార్చి నేరాలకు పురికొలిపే ఓ మత్తు పదార్థం!
ఉపేక్షిస్తే సమాజానికే సవాలుగా మారే ఓ మాదకద్రవ్యం!
ఇలాంటి పదార్థం సాధారణంగా ఎవరి దగ్గర దొరకుతుంది?
దారి తప్పిన దౌర్జన్యకారుల దగ్గర!
కానీ.. కాలేజీ కుర్రాళ్లు, స్కూలు విద్యార్థుల దగ్గర కూడా పట్టుపడుతోందంటే ఏమిటి దానర్థం?
పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యంగా ఉందని!
శాంతి భద్రతలు క్షీణించాయని!
ప్రభుత్వం నిద్రపోతోందని!
ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నదిదే!!
ఓ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థులు గుంపుగా గంజాయి వాడారన్నా...
ఓ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల దగ్గర గంజాయి నింపిన సిగరెట్ కాలుస్తూ ఓ బాలిక కనిపించిందన్నా...
ఓ విశ్వవిద్యాలయంలో భద్రతా సిబ్బంది విద్యార్థులకు గంజాయి విక్రయిస్తున్నట్టు బయటపడినా...
కాలేజీ కుర్రాళ్లు గంజాయి సరఫరాదారులుగా మారుతున్నారనే సందర్భాలున్నా...
ఇవన్నీ అడపా దడపా బయట పడిన వార్తలు కావు!
విశాఖపట్నం, శ్రీకాకుళం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, విజయనగరం, నెల్లూరు, తిరుపతి, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు సహా అనేక నగరాల్లో తరచూ చోటుచేసుకుంటున్న విపరిమాణాలు!
విస్తరిస్తున్న విషసంస్కృతికి ఆనవాళ్ళు!
ఇప్పుడు ఒక్కసారి కొన్ని గణాంకాల కేసి దృష్టి సారిద్దాం...
– ఆంధ్రప్రదేశ్‌లో 2021లో దొరికినంత గంజాయి దేశంలోని మరే రాష్ట్రంలోనూ దొరకలేదు! ఇది జాతీయ స్థాయిలో సమాచార సేకరణ చేసే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ప్రకటించిన చేదు నిజం!
– దేశవ్యాప్తంగా మొత్తం 7,49,761 కిలోల గంజాయి స్వాధీనమైతే... అందులో 2,00,588 కిలోలు ఆంధ్రప్రదేశ్ లో పట్టుబడిందే! ఇది దేశవ్యాప్తంగా దొరికిన దాంట్లో 26.75 శాతం!
ఈ గణాంకాలు చెప్పే విషయాలు మూడు...
1. పోలీసు వ్యవస్థ సమగ్రంగా పనిచేయడం లేదని!
2. గంజాయి సరఫరా చాప కింద నీరులాగా అల్లుకుపోయిందని!
3. ప్రభుత్వంలో నిర్లక్ష్యం, నిష్క్రియాపరత్వం పేరుకుపోయిందని!!!

**ఇవిగివిగో ఆనవాళ్లు...**
ఇటు తూర్పుగోదావరి నుంచి అటు విశాఖ వరకు విస్తరించిన మన్యంలో గంజాయి సాగు విచ్చలవిడిగా పెరిగిపోయింది. గంజాయి వ్యాపారులు గిరిజనులను ప్రలోభపెడుతూ వారి చేత గంజాయి సాగు చేయిస్తున్నా పోలీసులు చూసీ చూడనట్టు మిన్నకుంటున్నారు. గంజాయి మాఫియా నుంచి ప్రభుత్వ పెద్దలకు, పోలీసులకు, అధికారులకు ఎవరి వాటాలు వారికి అందడమే ఇందుకు కారణమనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా మన్యం ప్రాంతం నుంచి ఎలాంటి అటవీ ఉత్పత్తులను బయటి ప్రాంతాలకు రవాణా చేయాలన్నా అడుగడుగునా ఉన్న చెక్ పోస్టులను దాటుకు రావలసిందే. అయితే గంజాయి మాత్రం యధేచ్ఛగా రవాణా అవుతుండడానికి ముడుపులే ప్రధాన కారణమనేది బహిరంగ రహస్యమే. దేశంలో పలుచోట్ల పట్టుబడే గంజాయిలో అత్యధిక శాతం సరుకుకు ఆంధ్రా మూలాలున్నట్టు తరచు వార్తల్లోకి వచ్చే పచ్చినిజమే. ఇలా విరివిగా లభ్యమవుతున్న గంజాయికి కాలేజీ కుర్రాళ్లు, యువకులే కాదు... హైస్కూలు విద్యార్థులు సైతం అలవాటు పడుతుండడమే ప్రస్తుత కాలంలో అందరినీ కలవరపరుస్తున్న వాస్తవం. చాలా చోట్ల నేరాలకు గంజాయే కారణమవుతోందని గణాంకాలు చెప్పకనే చెబుతున్నాయి. మత్తులో నేరాలకు పాల్పడుతున్న 'గంజాయి బ్యాచ్' దాదాపు అన్ని జిల్లాల్లోనూ కనిపిస్తుండడం కాదనలేని సత్యం. తాజాగా ఇద్దరు యువకులు గంజాయి మత్తులో గుంటూరులో అర్థరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు స్వైర విహారం చేస్తూ ఇద్దరు కాపలాదారులను చంపేయడం, మరో ముగ్గుర్ని గాయపరచడం తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ ఉదంతం పోలీసుల వైఫల్యానికి ఉదాహరణగా నిలిచింది. అక్కడా ఇక్కడా అని కాదు... ఏకంగా ముఖ్యమంత్రి జగన్ నివాసానికి సమీపంలోనే గంజాయి బ్యాచ్ ఆగడాలకు అద్దం పట్టే సంఘటనలు అనేకం ఉన్నాయి. లంబాడీ పేట మహిళలు ఈ ఏడాది జనవరి 31న గంజాయి బ్యాచ్ మీద చేసిన ఫిర్యాదుకు ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలే లేవంటే, అది ప్రభుత్వం ఉదాసీనతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది. తిరిగి ఫిబ్రవరి 13న తాడేపల్లి పోలీసు స్టేషను పరిధిలో అంధ బాలిక ఎస్తేరు రాణిని గంజాయి మత్తులో కుక్కల రాజు అనే యువకుడు నరికి హత్య చేశాడు. అనేక నగరాల్లో రౌడీషీటర్లు కుర్రాళ్ళు, యువకులను ఆకర్షిస్తూ వారికి గంజాయి సరఫరా చేసి మత్తులోకి లాగుతున్నారు. అలవాటు పడిన వారిని సరఫరాదారులుగా మారుస్తున్నారు. గంజాయి రవాణా చేస్తే దాదాపు 30 శాతం వరకు కమీషన్ ఇస్తుండడంతో అమాయకులైన యువకులు వీరి గుప్పిట్లో కీలుబొమ్మలుగా మారుతున్నారు. ఈమధ్య తిరుపతి జిల్లా చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో పెద్ద ఎత్తున గంజాయి పొట్లాలు దొరకడం అందరినీ విస్తుపోయేలా చేసింది. ఇటీవలే ఓ బాలిక గంజాయి నింపిన సిగరెట్లు పీలుస్తూ కనిపిస్తే తల్లిదండ్రులు గమనించి గంజాయి సరఫరా గురించి పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో భద్రతా సిబ్బంది దగ్గర గంజాయి దొరకడం కుర్రాళ్లకు ఇది సులభంగా లభిస్తోందనే చేదు నిజాన్ని ఎలుగెత్తి చాటిచెప్పింది.

**ఉదాసీనతకు ఉదాహరణలు...**
ఆంధ్రప్రదేశ్‌లో అంతకంతకు విస్తరిస్తున్న నేర పరిస్థితులకు అద్దం పట్టే ఉదాహరణలకేసి దృష్టి సారిస్తే కోకొల్లలుగా కనిపిస్తాయి. ఓటు రాజకీయాలు తప్ప నిజమైన ప్రజా సంక్షేమం పట్టని జగన్ ప్రభుత్వం డొల్ల విధానాలకు సాక్ష్యంగా నిలిచే నిజాలు అనేకం విస్మయానికి గురి చేస్తాయి.

**అవేంటో చూద్దాం...**
– మహిళలపై దౌర్జన్యాలు దేశం మొత్తం మీద ఆంధ్రాలోనే అత్యధికం!
– నేరాల రేటు జాతీయ స్థాయి కంటే రాష్ట్రంలోనే ఎక్కువ!
– అత్యధికంగా నేరాలు చోటుచేసుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ 8వ స్థానానికి ఎగబాకింది!
– పోలీసులే నేరాలకు పాల్పడుతున్న రాష్ట్రాల్లో ఏపీ 5వ స్థానంలో నిలిచింది!
– కస్టడీ మరణాలు చోటుచేసుకునే సంఘటనల్లో ఏపీది 3వ స్థానం!
– ఎస్సీలు, ఎస్టీలపై జరిగే దౌర్జన్యాల్లో ఏపీది 7వ స్థానం!
ఇవన్నీ... కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ నేర గణాంక సంస్థ 2021 సంవత్సరానికి సంబంధించి వెల్లడించిన వివరాలలో నమోదైన అంశాలే. వీటిని పరిశీలిస్తే, వైకాపా ప్రభుత్వం ఎంతటి బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తోందో తేటతెల్లమవుతుంది!

## సీపీఐ 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయండి




**జగ్గయ్యపేట, నవంబర్ 17 :** రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న కృష్ణా జలాల పునః పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా, కరువు పరిస్థితులు పట్టించుకోని జగన్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 20,21 తేదీల్లో జరిగే 30 గంటల నిరసన దీక్షలో జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం డిపో సెంటర్‌లో ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయంలో దీక్షకు సంబంధించిన గోడ పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుతాలు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గట్టారు. తాగు, సాగు నీరు లేక రైతులు పలు ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి జగన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటాన్ని తప్పుబట్టారు. కరువుపై ప్రభుత్వం స్పందించక పోవటం దారుణమన్నారు. తెలంగాణ ఎన్నికల్లో లబ్ది పొందెందుకు మోడీ ప్రభుత్వం కృష్ణా జలాల వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. సాగు నీరు లేక నష్ట పోయిన పంటను పరిశీలన చేసి నష్ట పోయిన ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజి, ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు మాశెట్టి రమేష్ బాబు, కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు భోగ్యం నాగులు,మస్తాన్,ముజీబ్, భాను, కిషోర్, సాయి కుమార్, రాఖేష్, చందు, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ సభ్యుడును ఘనంగా సన్మానించిన షాజహాన్



**రేణిగుంట, నవంబర్ 17 (జనస్వరం) :** రేణిగుంట మండల కోఆప్షన్ సభ్యుడిగా వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అస్సాన్ సాహెబ్ ఎన్నికైన సందర్భంగా తన నివాసం నందు ముస్లిం మైనార్టీ సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్, షాజహాన్ మాట్లాడుతూ మండల కో ఆప్షన్ సభ్యుడు గా అస్సాన్ సాహెబ్ ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ జెండా మరల రెపరెపలాడుతూ ఎగురుతుందని బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రజల కోసం చేస్తున సేవలు వర్ణించలేమన్నారు. ముస్లిం మైనార్టీల పక్షపాతి ఎమ్మెల్యే మదన్న అని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎమ్మెల్యే మదన్న విశేష కృషి చేస్తున్నారని ముస్లిం మైనార్టీల కోసం ఎమ్మెల్యే చేసిన కృషిని ఎన్నటికీ మరువలేమన్నారు. రాబోయే ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్ రెడ్డిని మరోసారి అఖండ మెజారిటీతో గెలిపించి ఆయన రుణం తీర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలి సాహెబ్, ఇలియాస్, అబ్దుల్ గని, ఇష్తికార్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అవమాన భారంతో సొంతగూటికి వెళ్లిన ఆజాద్

- నేడే అన్నవరం ఈఓగా చంద్రమోహన్ బాధ్యతలు స్వీకరణ.
- ఆజాద్ వద్దు అంటూ శ్రీకాళహస్తిలో ఆగ్రహావేశాలు
- 3 బదిలీలు.. 3 రోజులు విరామం.. 2 సార్లు ఉత్తర్వులు మార్పులు.
- అపహాస్యం పాలైన దేవాదాయ శాఖ



కె.ఎస్. రామారావు



ఆజాద్





రామచంద్రమోహన్

**అన్నవరం, నవంబర్ 17 (జనస్వరం) :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అంటే ఒకప్పుడు హిందూభక్తాదులకు ఎంతో నమ్మకంతో ఉండి అధికారులు ప్రసంశలు పొందేవారు. అటువంటిది నేడు ఆ శాఖ ప్రజాప్రతినిధుల కబంధహస్తాల్లో ఉండడంతో వారి ఒత్తిడికి ఎప్పుడు ఏ జీవో ఇవ్వాలో.. ఎప్పుడు రద్దు చేయాలో అన్నది తెలియకుండా తయారైందని చెప్పవచ్చు. దీనికి ఉదాహరణగా చెప్పుకోవాలంటే ఇటీవల శ్రీకాళహస్తి విజయవాడ అన్నవరం ఈవోలను మారుస్తున్నట్లు రెండుసార్లు జీవోలు ఇవ్వడం అటు ప్రజల్లోనూ ఇటు భక్తుల్లోనూ అపహాస్యం పాలైంది. 15 వ తేదీన సిఎమ్ ఓ కార్యాలయం ద్వారా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఈవోగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ఆజాద్ ను శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానమునకు, అక్కడ పని చేస్తున్న కె.వి సాగర్ బాబును అనంతపురం జిల్లా కసపురం ఈఓ గాను, కమిషనర్ కార్యాలయంలో అదనపు కమిషనర్ గా ఉన్న కే రామచంద్ర మోహన్ ను డిప్యూటేషన్ పై ఆజాద్ స్థానంలో అన్నవరం నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శ్రీకాళహస్తి ఈవోగా ఆజాద్ వస్తున్నట్లు సమాచారం అక్కడ తెలియడంతో అక్కడ స్థానికంగా వ్యతిరేకత వ్యక్తం అయింది. దుర్గ గుడిలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు లేకుండానే పటిష్టంగా ఉన్న కోట్ల రూపాయల విలువచేసే భవనాలు సైతం గ్రామస్తులు వద్దని విన్నవించినా కూల్చివేసిన ఆజాద్ ఎట్టి పరిస్థితుల్లో రాకూడదని, అతను ఆదాయానికి మించిన అక్రమాస్తులు 152 కోట్ల మేర కలిగి ఉన్నారని ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన ఘన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఆజాద్‌పై అనేక అవినీతి ఆరోపణలతో పాటు శ్రీకాళహస్తి ఆలయ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తారని, శ్రీకాళహస్తి చెందిన అధికార పార్టీ నేతలకు తోడు అక్కడ ఎమ్మెల్యే సైతం సంయుక్తంగా ఆజాద్ అసలే వద్దు ఇతరులే ఎవరన్నా ముద్దు అని పేర్కొంటూ ఆగ్రహావేశాలు వ్యక్తపరచడంతో పాటు సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లి ఆజాద్ ఏకపక్ష నిర్ణయాలు, వాస్తవ పరిస్థితిని వివరించడంతో విజయం సాధించినట్లు సమాచారం. ఆజాద్ అన్నవరం నుండి 15వ తేదీ ఉదయమే రిలీవ్ అయ్యి శ్రీకాళహస్తి వెళ్లి జాయిన్ అవుదాం అన్న సందర్భంలో అక్కడ దేవస్థానం ఉద్యోగులతో పాటు రాజకీయ నాయకులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుసుకుని వాయిదా వేసుకున్నారు. ఇదిలా ఉండగా దేవాదాయ కమిషనరేట్ లో అదనపు కమిషనర్ గా ఉన్న కే రామచంద్ర మోహన్ ను ఆయన హెూదా కంటే చిన్నదైనా సంయుక్త కమిషనర్ కేడర్ కలిగిన అన్నవరం దేవస్థానం ఆలయ ఈవో గా బదిలీ చేయడం పైన ఆ శాఖ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. దీంతో బదిలీలు మూడు రోజులపాటు నిలిచిపోవడంతో భక్తులు నుండి విమర్శలు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల నుండి ఒత్తిడి అధికమవడంతో ఎట్టికేలకు మూడు రోజుల తదుపరి 17 వ తేదీన సీఎం ఓ ఆఫీసు పేరిట తిరిగి రెండోసారి పాత ఉత్తర్వులను వెనక్కు తీసుకుని తాజాగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అన్నవరం దేవస్థానం ఈవోగా చంద్రశేఖర్ ఆజాద్ బాధ్యతలు తీసుకున్న 9 నెలల కాలంలో తీసుకున్న పలు ఏకపక్ష నిర్ణయాలు వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడం ఓ పక్క, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆశీస్సులు, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా సహకారం తోడవడంతో ఆయనను బదిలీ చేయాలన్నా తలంపు పక్కకు పోయింది. దీంతో చేసేది లేక అన్నవరం దేవస్థానం ఈవో ఆజాద్‌ను తిరిగి దేవాదాయ కమిషనరేట్‌లో బాధ్యతలు స్వీకరించాలని, కే రామచంద్ర మోహన్‌ను అన్నవరం దేవస్థానం నకు ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి వారి దేవస్థానం ఈవోగా పనిచేస్తున్న కెఎస్ రామారావును శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు ఈవోగా అదనపు బాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులలో పేర్కొన్నారు. చేసేదిలేక ఆజాద్ శుక్రవారం విధులలో చేరకుండా శనివారం కమిషనరేట్‌లో బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం. అలాగే క్యాడర్ అడ్డంకులు తొలగిపోవడంతో అన్నవరం ఈఓగా కే రామచంద్ర మోహన్ శనివారం ఉదయం బాధ్యతలు తీసుకోనున్నట్లు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవోగా పనిచేస్తున్న కేఎస్ రామారావు రెండు మూడు రోజుల్లో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఈవోగా పూర్తి బాధ్యతలు స్వీకరిస్తారని తెలిసింది. ఇంటిలిజెన్స్ సమాచారం మీడియాలో వచ్చిన కథనాలు ఆధారంగా రత్నగిరి విధ్వంసకారుడిగా భక్తుల నుండి,ఉద్యోగస్తులు ఆఖరుకు ఆజాద్ విధ్వంసపు పనులు, వృధా వ్యయపు ఖర్చులు గురించి పలు మీడియాలలో వార్తలు రావడం, చివరి రోజులో స్థానికంగా ఓ సేవకుడిని 300 వ్రతాల మండపం వద్ద చేతితో కొట్టడం లాంటి దుందుడుగు చేష్టలు బాధ్యతలు మరిచిన చంద్రశేఖర్ ఆజాద్ 3 రోజులలో రెండు ఉత్తర్వుల బదిలీలుతో అవమానకర పరిస్థితి ఎదురవ్వడం స్వయం కృపరాధ వివాదాలే కారణంగా అభివర్ణించవచ్చు.


## గ్రామ గ్రామాన ఘనంగా నాగుల చవితి వేడుకలు



**చింతపల్లి నవంబర్ 17 (జనస్వరం) :** నాగుల చవితి పర్వదినాన్ని గ్రామ గ్రామాన భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి భక్తులు కుటుంబ సమేతంగా పుట్టల వద్దకు క్యూ కట్టారు నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందులో భాగంగా లోచలి రామకృష్ణ, సత్య వతి దంపతులు, గవరయ్య కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద పైపు గ్రామ సమీపంలో పుట్టలో పాలు పోసి పూజ నిర్వహించారు. అదే క్రమంలో ఇండుగ అచ్యుతరామయ్య, పింకీ దంపతులు కుటుంబ సమేతంగా నాగుల చవితి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోచల రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా నాగుల చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ శాంతులతో జీవించాలని ఆశిస్తూ, రాబోవు కాలంలో మరిన్ని నాగుల చవితి వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## మంచి మనసున్న వ్యక్తి మా సర్పంచ్..


### ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సర్పంచ్ ముందడుగు




**రేణిగుంట, నవంబర్ 17 (జనస్వరం) :** మంచి మనసున్న వ్యక్తి మా సర్పంచ్ నగేషం అని రేణిగుంట పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల శ్రేయస్సు, రక్షణే లక్ష్యంగా తన పరిధిలోకి రాకపోయినా ప్రజలకు ఉపయోగపడే పని చేస్తూ రేణిగుంట మేజర్ సర్పంచ్ నగేషం ప్రజల మన్ననలు పొందుతున్నారు. తిరుమల తిరుపతికి ముఖద్వారం రేణిగుంట, నిత్యం వేలాది మంది రేణిగుంట మీదుగా తిరుపతికి పయనిస్తున్నారు. రేణిగుంట తిరుపతి ప్రధాన రహదారి లోని రైల్వే ఫ్లైఓవర్ పైన రోడ్డుపై అమర్చిన ఇనుప కడ్డీలు దెబ్బతిని నిత్యం ప్రమాదాలకు కారణం అవుతావుంది. పట్టించుకోవాల్సిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో రోజు ఎవరో ఒకరు ప్రమాదానికి గురై హాస్పిటల్ పలవుతున్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రేణిగుంట సర్పంచ్ నగేషం స్పందించి రేణిగుంట పోలీసుల సహాయంతో బారికెట్ అడ్డుగా పెట్టి తన సొంత నిధులతో వెల్డర్ తో మరమ్మత్తు పన్నులు చేపించారు. పని చిన్నదే అయినా ఎంతోమందికి ఉపయోగపడే పని చేయడంతో వాహన చోదకులు స్థానికులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. సేవ చేయాలన్న సంకల్పం ఉంటే ఏ పరిధి అయిన గాని సేవ చేసే ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని తన స్థాయిలో ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్న సర్పంచ్ నగేషం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాకుండా రేణిగుంట పట్టణ ప్రజలు శభాష్ సర్పంచ్ అంటున్నారు.

# చివరికి ఏమీ తేల్చలేక విరాళాల్లో బొక్కలు వెతికే పనిలో పడ్డారు

**జగన్, సీఐడీ, సాక్షి దిగజారిపోయారంటూ విమర్శలు**



**మంగళగిరి, నవంబర్ 17 :** ఇటీవల ఏపీ సీఐడీ అధికారులు టీడీపీ ప్రధాన కార్యాలయానికి నోటీసులు జారీ చేయడం తెలిసిందే. విరాళాల వివరాలు ఇవ్వాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. దీనిపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమ స్పందించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసుని విచారిస్తున్న సీఐడీ చివరకు ఏమీ తేల్చలేక టీడీపీకి ప్రజలు అందించిన విరాళాల సొమ్ములో బొక్కలు వెతికే పనిలో పడిందని ఎద్దేవా చేశారు. పార్టీకి వచ్చే విరాళాల వివరాలు ఇవ్వాలని టీడీపీ కార్యాలయానికి నోటీసులిచ్చినట్టే, వివిధ మార్గాల్లో వైసీపీకి వస్తున్న డబ్బువివరాలు ఇవ్వాలని అడిగే ధైర్యం సీఐడీకి ఉందా? జగన్ రెడ్డి దేశంలోనే ధనికుడైన ముఖ్యమంత్రిగా ఎలా నిలిచాడో నిజాలు నిగ్గుతేల్చి ప్రజల ముందు వాస్తవాలు ఉంచే ధైర్యం సీఐడీకి ఉందా? అని బొండా ఉమ సూటిగా ప్రశ్నించారు. సీఐడీ విభాగం జగన్ రాజకీయ కక్షసాధింపుల కోసం పనిచేసే సంస్థగా దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సాక్షి పత్రికపైనా ఉమ విమర్శనాస్త్రాలు సంధించారు. అవినీతి విషపుత్రిక సాక్షి తప్పుడు రాతలతో... ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్షనేతల్ని తప్పుడు మనుషులుగా చిత్రీకరిస్తోందని మండిపడ్డారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజం చేయాలనే జగన్ రెడ్డి, వైసీపీ ఆలోచనా విధానాన్ని సాక్షి మీడియా తు.చ తప్పకుండా పాటిస్తోందని అన్నారు. "సీఐడీ విభాగం మొన్ననే టీడీపీ జాతీయ కార్యాలయానికి నోటీసులు పంపింది. ఆ నోటీసుల్లో సీఐడీ తమకు సంబంధంలేని, తాము అడగకూడని వివరాలు అడిగింది. తెలుగుదేశం పార్టీ... తమకు వచ్చే విరాళాల వివరాలు, ఆదాయ వ్యయాలకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్‌కు అందిస్తోంది. తమ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఇచ్చే వివరాలు.. వాస్తవాలు కళ్లముందు కనిపిస్తున్నా కూడా జగన్ రెడ్డి అవినీతి పుత్రిక సాక్షి కావాలనే తెలుగుదేశంపై బురదజల్లుతోంది. జగన్ రెడ్డి, అతని అవినీతి పత్రిక సాక్షి చేసే విషప్రచారాన్ని ఆధారాలతో సహా ఖండించడానికి తాము ఎప్పుడూ సిద్ధమే. తెలుగుదేశం పార్టీకి వచ్చిన విరాళాల వివరాలు ఎన్నికల కమిషన్ కు అందించినట్టే నేడు ప్రజల ముందు పెడుతున్నాం" అని బొండా ఉమ పేర్కొన్నారు. "2014-15 లో సభ్యత్వాల ద్వారా టీడీపీకి వచ్చిన విరాళం: రూ.53 కోట్లు సభ్యత్వం పొందిన వారు: 52,94,247 మంది. 2015-16 లో ఆన్ లైన్ ద్వారా సభ్యత్వం తీసుకునే అవకాశం కల్పిస్తే, 1,15,477 మంది సభ్యత్వం పొందారు. 2016-17లో 60,75,031 మంది సభ్యత్వాలు పొందారు. రెండు తెలుగు రాష్ట్రాల కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సభ్యత్వాలు నమోదు చేశారు. 2016-17లో సభ్యత్వాల ద్వారా తెలుగుదేశానికి వచ్చిన సొమ్ము అంతా 1300 బ్యాంక్ బ్రాంచుల ద్వారా వచ్చింది. తెలుగుదేశం పార్టీకి వచ్చే ప్రతిరూపాయి.. ఖర్చుపెట్టే ప్రతి పైసాకి లెక్క ఉంటుంది. తెలుగుదేశం పార్టీకి రూ.27కోట్లు తప్పుడు మార్గంలో వచ్చాయని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి కూడా న్యాయస్థానాల్లో తప్పుడు ప్రచారం చేశాడు. సంవత్సరాల వారీగా పార్టీకి వస్తున్న ప్రతి పైసా వివరాలు లెక్కలు అన్నీ బయటపెట్టాము. వైసీపీ నుంచి సాక్షి సంస్థకు వెళ్లిన రూ.150 కోట్ల సంగతేమిటి? రాజకీయ పార్టీ వైసీపీ తనకు వచ్చిన విరాళాల సొమ్ములో రూ.150 కోట్లు సాక్షి పత్రికకు చెల్లించింది. దానిపై సాక్షి పత్రిక ఎందుకు ఎలాంటి రాతలు రాయదు. తెలుగుదేశం పార్టీ మాదిరే, వైసీపీ కూడా వివిధ మార్గాల్లో వచ్చే సొమ్ము వివరాలు ఎప్పటికప్పుడు ఎందుకు ప్రజల ముందు ఉంచదు?" అంటూ బొండా ఉమ నిలదీశారు.

## జిల్లాలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ల నియామకాలు

**ఉత్తర్వులు జారీ చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు**





**నంద్యాల నవంబర్ 17 :** జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు కన్వీనర్లుగా, ఇన్చార్జిలుగా నియమిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నంద్యాల అసెంబ్లీకి అభిరుచి మధు, ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి భూమా కిషోర్ రెడ్డి, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి బివి సుబ్బారెడ్డి, డోన్ నియోజకవర్గానికి రమణ, నందికొట్కూరు నియోజకవర్గానికి నాగేశ్వరరావు, పాణ్యం నియోజకవర్గానికి బైరెడ్డి నవీన్ రెడ్డిలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. శ్రీశైలం నియోజకవర్గం వర్గానికి ఇంకా ఎవరిది నియమించకపోవడం విశేషం. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి కన్వీనర్‌గా నియమించిన అభిరుచి మధు నంద్యాల అసెంబ్లీ బరిలో పోటీలో ఉండేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాడు. ఎంతో నంద్యాలలో రాజకీయాలు రసదంద కాయంలో పడ్డాయి. బీజేపీ పెద్దలతో మంచి సంబంధాలు ఉన్న అభిరుచి మధు నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. 25 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గతంలో టీడీపీలో ఎన్నో ఉన్నత పదవులు పొంది పార్టీకి న్యాయం చేశారు. 2019 ఎన్నికల అనంతరం బీజేపీలో చేరి కేంద్ర పెద్దలతో శభాష్ అనిపించుకున్నారు. నంద్యాలలో రాజకీయాలు ఏం మలుపు తిరుగుతాయో వేచి చూడాల్సిందే.

## జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన జొల్లు ఆనంద్ రావు



**హైదరాబాద్, నవంబర్ 16 (జనస్వరం) :** ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం కలిగించాలని, తప్పు చేస్తే నాయకులను ప్రజలు నిలదీసే సందర్భం రావాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన జొల్లు ఆనంద్ రావు పేర్కొన్నారు. శుక్రవారం యూసుఫ్ గూడాలో విలేఖరులతో మాట్లాడారు. కారమ్ బోర్డు గుర్తుతో జూబ్లీహిల్స్ నుంచి ఎన్నికల్లో పోటీచేస్తున్నానని, ఇక్కడ శాసనసభ్యులు తనపై తప్పుడు కేసుని పెట్టారని, ఇలా ఎంతో మందిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడంతో ఆయన ఓటమే ధ్యేయంగా జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి ప్రజలకు అవగాహన కల్పి స్తున్నామన్నారు. బోరబండ సైట్3లో నివాసిస్తున్న జొల్లు ఆనంద్ రావు ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి మద్దతు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్‌లో మార్పు అవసరం అని భావించి ఎలా అయినా ప్రజలకి ప్రభుత్వ వైఫల్యాలు గురించి వివరిస్తున్నానని టైగర్ ఆనంద్ అన్నారు.

## ఎస్సీల నిధులు వారి అభివృద్ధికై వినియోగించాలి





**గుడివాడ, నవంబర్ 17 :** కేంద్ర ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి కొరకు ఇస్తున్న ఎస్సీ సప్లై నిధులను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తున్న విధానాన్ని ఆక్షేపిస్తూ భారతీయ జనతా పార్టీ గుడివాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావుకి మెమరాండం అందించుట కొరకు ఆయన క్యాంపు ఆఫీస్‌కి వెళ్ళారు. శాసనసభ్యులు అందుబాటులో లేని కారణంగా ఆయన ఆఫీసు ఇంచార్జి లక్ష్మీజికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీలు అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించటం ఎస్సీల అభివృద్ధిని అడ్డుకోవడమే అని వారి కొరకు ఇంతకుముందు అమలవుతున్న 26 రకాల పథకాలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి అభివృద్ధిని అడ్డుకుంటుందని, ఇకనైనా ఎస్సీలు అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను వారికి మాత్రమే అందజేయాలని, నిధులు లేని కార్పొరేషన్ ద్వారా వారికి ఎటువంటి ఉపయోగం జరగదని, రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా రద్దు చేసిన 26 పథకాలను అమలు చేసి వారి అభివృద్ధికి బాటలు వేయాలని నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు ఎర్రపోతు అర్జున్ కృష్ణాజిల్లా ప్రవాస్ యోజన్ ప్రముఖ సూర్య గాంధీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడి సతీష్ ఎస్సీ నాయకులు దాఖరపు రవి ప్రసాద్ రావూరి కోటేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శులు పల్లపోతు మురళి మాదాసు సత్యనారాయణ కృష్ణా జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్ గుడివాడ కొకన్వీనర్ అలగంజి ప్రభాకర్ పట్టణ బిజెపి నాయకులు సింకుల లింగమూర్తి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన వృద్ధురాలు బాలమ్మ



**చింతపల్లి నవంబర్ 17 (జనస్వరం) :** పాము కాటుకు గురై వృద్ధురాలు ఆసుపత్రి పాలైంది. వివరాల్లోకి వెళ్తే జీకే వీధి మండలం కే.కోడిసింగి గ్రామానికి చెందిన బోనంగి బాలమ్మ వ్యవసాయ పనుల నిమిత్తం చేనుకి నడుచుకుంటూ వెళుతుండగా మార్గ మధ్యలో పాము కాటుకు గురైంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక వైద్యాధికారిణి ఇందిర ప్రియాంక బాధితురాలు బాలమ్మకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఎప్పటికప్పుడు ఆమె ఆరోగ్య పరిస్థితిని పరీక్షిస్తున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, బాధితురాలు ఆరోగ్యం నిలకడగానే ఉందని ఆమె సూచించారు.

## టీడీపీ ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై అఖిలపక్ష సమావేశం

**- టీడీపీ తరపున హాజరైన అచ్చెన్నాయుడు, బుద్ధా వెంకన్న, కొల్లు రవీంద్ర**

**- సీపీఐ రామకృష్ణ, జనసేన తరపున పోతిన మహేశ్ హాజరు**



**విజయవాడ, నవంబర్ 17 :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బీసీల సమస్యలపై శుక్రవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, రౌండ్ టేబుల్ సమావేశం ఇన్చార్జి బుద్ధా వెంకన్న, టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షుడు కొల్లు రవీంద్ర, సీపీఐ రామకృష్ణ, జనసేన నేత పోతిన మహేశ్ తదితరులు పాల్గొన్నారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ "నా ఎస్సీలు, నా బీసీలు అంటున్న జగన్ ఏంచేశారు? దళితులు, బీసీలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు? దాడులపై ఏ ఒక్క బీసీ మంత్రి అయినా స్పందించారా? రాష్ట్రాన్ని ఐదుగురు వ్యక్తులకు ధారాదత్తం చేశారు" అని అన్నారు. బుద్ధా వెంకన్న మాట్లాడుతూ "జగన్ ప్రభుత్వం బీసీలను చూసి ఓర్వలేకపోతోంది. అచ్చెన్నాయుడికి గద బహూకరించాం. ఎందుకంటే... చంద్రబాబు చేస్తున్న పోరాటానికి హనుమంతుడిలా వెంట ఉండి సాయపడుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఇటు చిత్తూరు వరకు వైసీపీ శ్రేణులను తరిమి తరిమి కొడతాడని ఆయనకు గద ఇచ్చాం" అని అన్నారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ "బీసీలను మోసగించేందుకే వైసీపీ సామాజిక బస్సు యాత్ర చేపడుతోంది. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బీసీలు బుద్ధి చెబుతారు" అని అన్నారు. సీపీఐ రామకృష్ణ మాట్లాడుతూ "టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నా. అదే సమయంలో సీపీఐ-సీపీఎం కూడా అసెంబ్లీలో ఉండాలి. ప్రశ్నించే గొంతుకలు ఉన్నప్పుడే అధికార పక్షం సక్రమంగా నడుస్తుంది. వైసీపీని నడిపించే నలుగురు కీలక నేతలు జగన్ సామాజిక వర్గానికి చెందిన వారే. రాష్ట్రంలో పేరుకు మాత్రమే సామాజిక న్యాయం ఉంది. రాష్ట్ర ఆదాయాన్ని కొల్లగొట్టిన వీళ్లు ఇప్పుడు సామాజిక సాధికార యాత్ర అంటున్నారు" అని అన్నారు. పోతిన మహేశ్ మాట్లాడుతూ "జగన్ ముమ్మాటికీ బీసీ ద్రోహి. బీసీలపై వైసీపీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 10 శాతం రిజర్వేషన్లను జగన్ తీసేశారు" అని అన్నారు.

# వైసీపీ నుండి జనసేనలోకి చేరికలు



**ధర్మవరం, నవంబర్ 17 :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ నుండి జనసేనలోకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణం 29వ వార్డు సుందరయ్య నగర్, సత్య సాయి నగర్ నుండి చెందిన 10 మంది కుటుంబాలు చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునిచ్చారు. పార్టీలోకి చేరిన యువత మాట్లాడుతూ యువతను జనసేన పార్టీ అయితేనే ఆదుకుంటుందని ధర్మవరంలో మధు అన్న గెలిస్తేనే ధర్మవరం అభివృద్ధి చెందుతుందని చేనేతలు పడుతున్న కష్టాలు, యువత పడుతున్న కష్టాలు ఇవన్నీ మధు అన్న ఎమ్మెల్యే అయ్యాక తీర్చి ప్రతి ఒక్కరికి అండగా ఉంటారన్న నమ్మకంతోనే మేము జనసేన పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలారి ప్రతాప్, కుల్లం పల్లి రమేష్, మురెప్ప గారి శంకర్ నాయుడు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోజులు లెక్కపెట్టుకోండి


**వైసీపీ నాయకులకు అఖిలప్రియ హెచ్చరిక**



**నంద్యాల, నవంబర్ 17 :** రాష్ట్రంలో అరాచక పాలన, పోలీసుల అడ్డు పెట్టుకొని బెదిరింపు పాలన సాగుతుందని, ఈ పాలన సాగన్నంపేందుకు రాష్ట్రంలోని ప్రజలు ఎప్పుడో సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అహోబిలంలో బాబుతో జాబ్ గ్యారెంటీ కార్యక్రమంతో పాటు అరాచక పాలనపై ధ్వజమెత్తారు. జిల్లాలోని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. టీడీపీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త శ్రమిస్తున్నాడన్నారు. బెదిరింపు రాజకీయాలకి ఎవరు భయపడేది లేదని, కార్యకర్తలు అన్నింటికీ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగరేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ప్రజలను మానసికంగా హింసించి వేధింపు ప్రజలకు రూపాయి ఇచ్చి 100 తీసుకుంటున్న ఈ జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పడగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్న ఆరోపించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పరిపాలన సాగించటం తగదన్నారు. మాకు రోజులు వస్తాయి, మేమంటే ఏందో చూపిస్తాం అంటూ హెచ్చరించారు. ఈ వైసీపీ నాయకులు రోజులు లెక్క పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. మీ అధికారమిక కొద్దిరోజులే ఎన్నికల అనంతరం టిడిపి జెండా పాతటం ఖాయమన్నరు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమం గారి చేసి 52 రోజులు జైల్లో ఉంచి ఎలాంటి ఆధారాలు చూపెట్టకపోవడం విశేషమన్నారు. టీడీపీకి పెరుగుతున్న ఆదరణ చూసి వైసీపీ నాయకుల్లో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు.

## 62వ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బొల్లెద్దుల రవిచంద్ర

**- నియామక పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**



**విజయవాడ, నవంబర్ 17 :** 62వ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బొల్లెద్దుల రవిచంద్రను నియమిస్తూ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ పనిచేసేటువంటి వారిని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు గుర్తింపు ఇవ్వడం వారికి పదవులను ఇవ్వటం ఆనవాయి తీగా వస్తున్నదని, బొల్లెద్దుల రవిచంద్ర పార్టీ ఎదుగుదలకి పార్టీ కార్యక్రమాలకి, పార్టీ నిర్మాణానికి కూడా సేవలను అందిస్తున్నటు వంటి నేపథ్యంలో అతని సేవలను గుర్తించి తెలుగుదేశం పార్టీ 62వ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు పడుతున్న ఇబ్బందులను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు. జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని మరిచిపోయి ప్రజా విధ్వంసకర విధానాలతో ముందుకెళ్తుందని, 2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించి, ప్రతి ఏడాది జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని అనేక సార్లు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. తప్పకుండా కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందని, పదవులు తీసుకోవడమే కాకుండా పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని తెలియజేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, డివిజన్ ఇంచార్జి పైడి శ్రీను, డివిజన్ అధ్యక్షులు తొట్టెంపూడి ఉదయ శంకర్, బెజ్జం జయపాల్, జే.సాయి, రౌతు మంగరాజు, గోసుల రవి, కే.విజయ్, గుండ్ల పాక శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో లంకల దీపక్ రెడ్డి పాదయాత్ర



**హైదరాబాద్, నవంబర్ 16 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలో వెంకటగిరి, హైలం కాలనీ, భగవతి నగర్, స్రవంతి నగర్, ఇక్రిశాట్ కాలనీ లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ఇంటి ఇంటికి ప్రచారం చేశారు. తనకు ఒకసారి అవకాశం ఇవ్వమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కుంభాల గంగరాజు, ప్రేమ్ కుమార్, బంగారు ప్రశాంత్, బరిగెల జ్ఞానేశ్వర్, పులి రామ్, బడుగు సతీష్, కొండపల్లి చంద్ర మోహన్, కృష్ణమూర్తి, ప్రశాంత్, కాట్రాజ్, ఫానిల్ కుమార్, మహిళ నాయకురాలు స్వప్న, కృష్ణవేణి, నాగమణి, హరిణి, కుమారి, కవిత, భవాని, కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా ఉన్న సహకార రంగానికి విశేష ప్రాధాన్యతనిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- అత్యంత ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు**

**- రైతాంగ శ్రేయస్సుకై సహకారం అందిస్తున్న పిడిసిసి బ్యాంక్**

**- చీరాల పిడిసిసి బ్యాంక్ రైతులకు అందిస్తున్న సేవలు ప్రశంస నీయం**

**- అతిథులకు ఘన సన్మానం**

**- సహకార శాఖ బాపట్ల జిల్లా ఆడిట్ అధికారి కె.యలమందరావు**




**చీరాల, నవంబర్ 17 (జనస్వరం) :** ప్రపంచవ్యాప్తంగా వ్యా పించి ఉన్న, సహకార రంగానికి కేంద్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్య తని ఇస్తుందని, రైతాంగ శ్రేయ స్సుకై,వారి అభ్యున్నతికై, చీరా ల పిడిసిసి బ్యాంకు వారు, ఇతోధికంగా అందిస్తున్న సహకారం, సేవలు ప్రశంసనీయమని, సహకార శాఖ బాపట్ల జిల్లా ఆడిట్ అధికారి కె.యలమందరావు అన్నారు. ఈ నెల 14వ తేదీ నుండి, అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న 70వ అఖిలభారత సహకార వారోత్సవాలలో భాగంగా, చీరాల పిడిసిసి బ్యాంక్ మేనేజర్ టి.ఎస్.వాసుదేవసింగ్ అధ్య క్షతన, చీరాల పిడిసిసి బ్యాంక్ ఆవరణలో జరిగిన సమావేశంలో, ముఖ్యఅతిథిగా యలమందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలమందరావు మాట్లాడుతూ, సహకార రంగ విశిష్టతను వివరిస్తూ, చీరాల పిడిసిసి బ్యాంకు ప్రజలకు, ప్రత్యే కించి రైతులకు అందజేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, బ్యాంక్ అభివృద్ధికి, మంచి పేరు తీసుకు వచ్చేందుకు మేనేజర్ వాసుదేవ సింగ్ చేస్తున్న కృషిని అభినం దించారు. సహకార సమాఖ్య ఖాతాల గురించి, రైతులకు బ్యాంకు అందజేస్తున్న సేవల గురించి, మేనేజర్ వాసుదేవ సింగ్ వివరించారు. ఆడిట్ ఆఫీస్ సూపరింటెండెంట్ బి.కోటి వీరయ్య మాట్లాడుతూ, సహకార సూత్రాలు, సహకార రంగ ఆవశ్యకత, సహకార వారోత్స వాల ఆవశ్యకత గురించి వివరించారు. అతిథులను బ్యాంకు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా, అత్యంత ఘనంగా సన్మానించారు. తొలుత జెండా ఆవిష్కరణ, సహకార శాఖ తయారు పరిచిన సహకార ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సహకార శాఖ బాపట్ల జిల్లా ఆడిట్ అధికారి కె.యలమందరావు, ఆడిట్ ఆఫీస్ సూపరింటెండెంట్ బి. కోటి వీరయ్య, చీరాల పిడిసిసి బ్యాంక్ మేనేజర్ టి.ఎస్.వాసు దేవసింగ్ చీరాల ఆర్.ఓ.ఆఫీస్ చీఫ్ మేనేజర్ ఎం.యుశ్వేశ్వర రావు, చీరాల సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీస్ సూపరిం టెండెంట్ బి. సుధాకర్, చీరాల పిఎసిఎస్ చైర్ పర్సన్ బోయిన కేశవులు, పందిళ్ళపల్లి పిఎసి ఎస్ చైర్ పర్సన్ పల్లప్రోలు శ్రీని వాసరావు, చీరాల పిడిసిసి బ్యాంకు సూపర్ వైజర్ ఎస్.భ వాని, పర్చూరు పిడిసిసి బ్యాంక్ సూపర్ వైజర్ కె.శ్రీనివాసరా వు, సహకార శాఖ, పిడిసిసి బ్యాంక్, సహకార సంఘాల సి.ఇ.ఓ.లు, సిబ్బంది, ఎస్.హెచ్.జి., జే.ఎల్.జి. గ్రూపుల సభ్యులు, చీరాల మున్సిపల్ ఆఫీస్ ఆర్.పి.లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఇళ్ళలో దొంగలు పడే వారు ఇప్పుడు ఓట్ల దొంగలు వచ్చారు

- రైతాంగానికి నీరందించలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం
- అడ్డదారుల్లో ముఖ్యమంత్రి అక్రమ సంపాదన
- మద్యంతో వ్యాపారం చేస్తున్న ఏకైక సీఎం జగన్
- మాఫియాకు అడ్డాగా ఇసుక
- దగ్గుబాడు మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు, నవంబర్ 17 (జనస్వరం) :** రైతాంగానికి నీరందించలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని, దగ్గుబాడులో మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా, జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తన ప్యాలెస్ ను నింపుకో వడం కోసం, మద్యాన్ని వ్యాపారంగా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. దేశంలోమద్యం వ్యాపారం చేసే ముఖ్యమంత్రిగా, జగన్ చరిత్రలో నిలుస్తున్నా డని ఎద్దేవా చేశారు. సహజ వనరుల ను కొల్లగొడుతూ, ఇసుక ధరలు పెంచి, అక్రమ వ్యాపారానికి, ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ల క్ష్యం, అసమర్ధత, చేతగానితనం వల్ల, రైతుల పరిస్థితి అగమ్యగో చరంగా మారిందన్నారు. రైతన్నలకి సమస్యలు తెచ్చిపెట్టే ము ఖ్య మంత్రి, ఈ ప్రభుత్వం మనకు అవసరమా.... అని ప్రశ్నించారు. వ్యవసాయంపై ఆధార పడిన ఈ ప్రాంతంలో, రైతులకు ప్రణా ళికాబద్ధంగా, సాగునీరు అందించిన దాఖలాలు లేవన్నా రు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సాగర్ కాలువను ఆధునీకీకరించి, ఒక ప్రణాళిక బద్ధంగా పంటల అవ సరాలకనుగుణంగా, సాగునీరు అందించామని గుర్తు చేశారు. వ్యవసాయం మీద ఆధారపడి, రైతులు కౌలు రైతులు ఎక్కువగా ఉన్న గ్రామం దగ్గుబాడు అన్నారు. దగ్గుబాడు అభివృద్ధి బాధ్యత తనదేనని, వచ్చే మన ప్రభుత్వంలో, అన్ని వర్గాల అభ్యున్నతికి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కులం, మతం, ప్రాంతం పేర్లు చెప్పి మరొక్క ఛాన్స్ అని అడుగుతారనీ, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞతతో, అభివృద్ధి చేసిన వారికే ఓటే యాలన్నారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన ఈ ముఖ్య మంత్రి, నాలుగున్నర సంవత్సరాల కాలంలో, పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడన్నారు. రెండున్నర నుండి మూడు రూపాయలకు వచ్చే, విద్యుత్ ప్యాకేజీ అగ్రిమెంట్లను రద్దు చేయించి, మళ్ళీ 15 నుండి 20 రూపాయలకు కొనడం వల్ల, ఈ సర్ ఛార్జీలు ఇంతలా పెరిగి, సామాన్యులపై విద్యుత్ చార్జీల పెనుభారం మోపాడన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, బాబు ప్రక టించిన మినీ మేనిఫెస్టోలో భాగంగా, ప్రతి రైతుకి, కౌలు రైతుకి వ్యవసాయ పెట్టుబడి కింద, రు.20 వేల ఆర్ధిక సహాయం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే, అంతమందికి 15 వేల రూపాయలు, మహాశక్తి పథకం కింద, అర్హులైన ప్రతి మహిళకు 18 వేల రూపా యలు, ఏటా అందిస్తాం అన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. ప్రజ లందరినీ కంటికి రెప్పలా కాపాడుకునే, తెలుగుదేశం పార్టీని మనం జాగ్రత్తగా చూసుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే 2019లో అభివృద్ధి ఆగిపో యిందో, అక్కడి నుండే తిరిగి మన అభివృద్ధి కార్యక్ర మాలన్నింటినీ కొనసాగిస్తామ ని,ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గతంలో ఎప్పుడైనా ఇళ్లలో దొంగలు పడేవారు. ఇప్పుడు గ్రామాల్లో దొంగ లు (ఓట్ల దొంగలు) పడుతున్నారన్నారు. అక్రమంగా బతికున్న వారిని చనిపోయినట్లుగా పెట్టి, ఓట్లు తీసేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంకా చాలా చోట్ల ఇలాగే ఫారం 7లు పెట్టార న్నారు. ఇందులో ఉన్న వారందరి మెడకు ఉచ్చు బిగుస్తుందని తీగ లాగాం.., డొంకంతా కదు లుతుందన్నారు. ఇప్పటికే ముగ్గురు ఎస్ఐలు, ఒక సీఐ సస్పెండ్ అయ్యారన్నారు. 12 మంది బిఎల్వో లకు షోకాజు నోటీసులు ఇచ్చారన్నారు. పోలీస్ స్టేషన్లో ఇప్పటికే 14 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని, 159 మంది ఇందులో ఉన్నారని, 30 మందిపై చర్యలు తీసుకున్నారని, ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, 1300 మంది ఈ దొంగతనానికి, తమ సహాయ సహకారాలు అందజేశారని, ఇది సైబర్ క్రైమ్ కింద అతి పెద్ద నేరమన్నారు. అంతేకాకుండా ఫేక్ సిమ్ కార్డ్ రాకెట్ కూడా, వీళ్ల కు వర్తిస్తుందని, ఏ ఒక్కరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఒక్క ఓటు కూడా పోనివ్వకుండా, మన శక్తి వంచన లేకుండా పోరాడు తామన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ,ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి, హామీ ఇస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూప ర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేశారు. తొలుత ఓరుగంటి కనక నాగవరప్పుమ్మ ఆలయంలో, ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ స్తులు ఎమ్మెల్యే ఏలూరికి అడు గడుగున బ్రహ్మరథం పట్టారు.

## ఘనంగా నవీన్ యాదవ్ జన్మదినం





**హైదరాబాద్, నవంబర్ 17 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో యువ నాయకుడు జూబ్లీ హిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి నవీన్ యాదవ్ జన్మదిన కార్యక్రమం మహమూద్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి తన తండ్రికి ఇచ్చిన మాటకు విలువ ఇస్తూ నేను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ నుంచి విరమించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఢిల్లీ నుంచి వచ్చిన ఏఐసీసీ శ్యామ మొహమ్మద్ మాట్లాడుతూ సింహం కొడుకు వచ్చాడు ఇక కాంగ్రెస్ విజయానికి తిరుగులేదు జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ అజరుద్దీన్, సీఎన్ రెడ్డి, భవాని శంకర్, శ్రీశైలం యాదవ్ ఇంకా అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు జన్మదిన వేడుకలో పాల్గొన్నారు.

# వాకింగ్ ట్రాక్, మంచినీటి చెరువు ప్రారంభం

**తాడేపల్లిగూడెం, నవంబర్ 18 (జనస్వరం) :** పెంటపాడు మండలంలో బొలిశెట్టి శ్రీనివాస్ వారి తనయులు రాజేష్ ఇరువురితో శుక్రవారం గణంగా పల్లెపోరు కార్యక్రమం సాగింది. ఈ కార్యక్ర మంలో ముందుగా దర్శిపర్రు గ్రామంలో పాడపైన మంచినీటి చెరువును జనసేన గ్రామ సర్పంచ్ కోల శేషవేణీ మార్కండేయుల దంపతులు మరియు పాలకమండలి దర్శిపర్రు గ్రామ ప్రజల సహ కారంతో సుమారు 35 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్ మరియు మంచినీటి చెరువును ఏర్పాటు చేసి బొలిశెట్టి శ్రీనివాస్, బొలిశెట్టి రాజేష్‌తో రిబ్బన్ కటింగ్ చేసి మంచి నీటిని, వాకింగ్ ట్రాకింగ్ ప్రారంభించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏళ్ళు గడుస్తున్న కిలోమీటర్ దూరంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉన్న దర్శిపర్రు గ్రామానికి డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి పెట్టకపోవడం,వైసీపీ ప్రభుత్వాన్ని జనసేన సర్పంచు ఎన్నిసార్లు డ్రైనేజీ వ్యవస్థపై అభ్యర్ధన చేసిన తిరస్కరించడం వైసీపీ దృశ్య చర్య అని ఎలక్షన్ అనంతరం దర్శిపర్రు గ్రామంలో కోటిన్నర రూపా యలు గ్రాంట్ అని చెప్పి అభివృద్ధి పథకాలకు శిలాఫలకం వేసి నాలుగున్నర సంవత్సరాలు గడిచిం దని ఆ శిలా పలకలు శిలాఫలకాలుగానే మిగిలిపోయాయని శ్రీనివాస్ ఎద్దోవ చేశారు. ఈ కార్యక్ర మంలో పెంటపాడు మండలం అధ్యక్షులు పుల్లా బాబి, పెంటపాడు మండలం మహిళా అధ్యక్షురాలు పెనుబోతుల సోమలమ్మ, స్థానిక నాయకులు మద్దూరి సత్య నారాయణ, ఐటం వెంకన్న బాబు, ఏపూరి ప్రభాకర్, దంగేటి అన్నవరం, పాలూరి బూపాల్, వీరంశెట్టి పల్లపరాజు, పాలూరి శ్రీను,



ఏపూరి వెంకటేశ్వరరావు, ఆల కరుణ, నల్ల మట్టి మోహన్ రావు, మాదిరెడ్డి రమేష్, గట్టి రాము, పంతం వంశీ, తదితరులు, తాడేపల్లిగూడెం జనసేన నాయకులు జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

## మదనపల్లిలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**మదనపల్లి, నవంబర్ 18 (జనస్వరం) :** మదనపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మదనపల్లెలో జనసేన టిడిపి ఉమ్మడి కార్యక్రమాలు గురించి అలాగే పార్టీలో పనిచేస్తున్న నాయ కులు అభిప్రాయాలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనసేన టిడిపి పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనే యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, మదనపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి దారం హరిప్రసాద్, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మల్లిక, ఉపాధ్యక్షురాలు రూపా, జన సేన నాయకులు తులసి శ్రీనివాసులు, యుత్ వింగ్ ఉపాధ్యక్షులు ధరణి, గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఆకుల శంకర, అశ్వత్, అశోక్ కుమార్, కార్యదర్సులు నాగరాజు, పాల్గున, కోటకొండ చంద్రశేఖర్, తొక్కోల శివ, స్టూడెంటు వింగ్ అధ్యక్షులు సుప్రీం హర్ష, ఉపాధ్యక్షుడు జనసేన సోను, ప్రధాన కార్యదర్శి యాసిన్, అనిల్, గణేష్ మైనారిటీ నాయకులు జాఫర్, అయాజ్ రూరల్ ఉపాధ్యక్షుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధంలో పౌరుల మృతి బాధాకరం

"ఇటీవల తెలిసిన వాళ్లు నాకు ఓ వైరల్ వీడియో పంపించారు. అందులో నేను పాట పాడుతున్నట్టుగా ఉంది. ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేస్తూ డీప్ ఫేక్ వీడియోలు రూపొందిస్తున్నారు. ఇది సమస్యాత్మకమైన అంశం. డీప్ ఫేక్ వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఈ తరహా వీడియోలపై మీడియా, పాత్రికేయులు ప్రజలకు అవగా హన కల్పించేందుకు ప్రయత్నించాలి. కొత్త పుంతలు తొక్కుతున్న టెక్నాలజీతో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కో వడంపై ప్రజలను సన్నద్ధం చేయాలి" అని మోదీ పిలుపు నిచ్చారు. అంతేకాదు, వైరల్ అవుతున్న డీప్ ఫేక్ వీడియోలను గుర్తించి, వాటిని ఫ్లాగ్ చేసి హెచ్చరికలు జారీ చేయాలని చాట్ జీపీటీ బృందాన్ని కోరినట్టు మోదీ వెల్లడించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## నియంతృత్వ పాలనతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారు



కొడుకు ఉద్యోగం, కరెంటు బిల్లుల సాకు చూపి ఫించన్లు, రైతులకు అందాల్సిన భరోసా ఎగ్గొడుతున్నారు. ప్రతి కుటుంబాన్ని ఇబ్బందిపెడు తున్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై స్పందించే మనసు లేదు. ప్రజాప్రతినిధులు ఇసుక వ్యాపారాలు, ఆస్తులు పెంచుకోవడం మీద మినహా ప్రజల ఇబ్బందులు పట్టించుకోవడం లేదు.

**దుర్మార్గ పాలనకు చరమ గీతం పాడాలి**

రాష్ట్రంలో రైతుకి ఆపద వస్తే పట్టించుకునే దిక్కు లేదు. రైతు భరోసా కేంద్రాల పేరిట అతి పెద్ద కుంభకోణానికి తెరతీశారు. రైతు భరోసా కేంద్రాలు దళారులు, వైసీపీ నాయకులకి మాత్రమే ఉపయోగపడుతున్నాయి. నీటి పారుదల శాఖ మంత్రికి నీటి నిర్వహణ తెలియదు. రైతుల ఇబ్బందులు తెలియవు. ప్రతి కార్యక్రమంలో కమిషన్లు, లబ్ది మినహా చేసింది లేదు. ప్రకృతి విపత్తుల్లో రైతులు నష్టపోతే పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు క్షేత్ర స్థాయిలో పర్యటించి వారికి అండగా నిలిస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. రాష్ట్రంలో 60 శాతం ప్రజానీకానికి పని కల్పించే వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలి దోచుకో, దాచుకో అన్న అంశానికే ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామాల్లో కులాలు, వర్గాల మధ్య చిచ్చుపెడుతున్నారు. ఇలాంటి దుర్మార్గ పాలనను సాగనంపాలంటే ఇరు పార్టీల శ్రేణులు అని స్థాయిల్లో కలసి పని చేయాలి. వైసీపీ పాలనకు చరమ గీతం పాడాలి. త్వరలో జనసేన, తేదీపీ ఉమ్మడి మేనిఫెస్టో వస్తుంది. రైతులు, మహిళలు, యువతకు పనికి వచ్చే అంశాలు అందులో ఉన్నాయి. రాష్ట్రాన్ని కాపాడాలన్న ఏకైక లక్ష్యంతో కలసి ముందుకు వెళ్దాం. రేపు, ఎల్లుండి రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపై నిర్వహించే డిజిటల్ క్యాంపెయిన్ లో ప్రతి ఒక్కరు పాల్గొని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రోడ్ల పరిస్థితిని ప్రపంచానికి తెలియ చేయండి. ఉమ్మడి ప్రణాళికను ప్రజల్లోకి తీసుకువెళ్లండి" అన్నారు.

**ప్రజావంచక ప్రభుత్వాన్ని సాగనంపాలి : ఆలపాటి రాజేంద్రప్రసాద్**

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ఎన్నికల ముందు నేనున్నా నేను కన్నా.. మాట తప్పను మడమ తిప్పను.. ఒక్క ఛాన్స్ అంటే ఆ మాయమాటలు నమ్మి ప్రజలు జగన్ రెడ్డికి ఓటు వేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలి అన్ని వర్గాలను మోసం చేశాడు. నా ఎస్సీ, నా ఎస్టీ అని చెప్పిన ఈ ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధంగా వారి అభివృద్ధికి కేటాయించిన నిధులను దారి మళ్లించారు. రాజ్యాంగబద్దంగా పంచాయితీలకు వచ్చిన నిధులు పక్కదోవ పట్టించారు. నాడు – నేడు పేరిట దోపిడి చేశారు. ప్రతి అడుగులో ప్రజల్ని వంచిస్తున్న ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఇరు పార్టీలు కలసి ప్రయాణం చేయాలి. ప్రజల భవిష్యత్తుకి గ్యారెంటీ ఇచ్చే విధంగా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించాం. కలసి ప్రజల్లోకి తీసుకు వెళ్దాం" అన్నారు. ఇరు పార్టీల రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వాసుపత్రిలో దేవుని హుండిలో
## రోగులు సమర్పించే సొమ్ము మాయం

**కర్నూలు, నవంబర్ 17 :** కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో దేవుని హుండిలో రోగులు సమర్పించే సొమ్ము మాయమైంది. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో దేవుని హుండికే గుర్తు తెలియని వ్యక్తులు శఠగోపం పెట్టారు. కార్డియాలజి విభాగం ఆవరణలో ఉన్న వినాయకుడి హుండీ సొమ్ము మాయమైంది. ఆసుపత్రికి వచ్చే రోగులు సమర్పించే సొమ్ము మాయం చేశారని స్పందనలో కలెక్టర్‌కు ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టాలని సిఎస్ఆర్ఎమ్‌వోను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డి హుండీ సొమ్ము మాయం ఘటనతో క్యాజువాలిటీ, కార్డియాలజి విభాగం ఆవరణలో దేవుళ్ళ విగ్రహాల వద్ద ఉన్న హుండీలను ఆసుపత్రి అధికారులు తొలగించారు.

## అనుమానంతో భార్యకు పరీక్ష

**చిత్తూరు, నవంబర్ 17 :** భార్యపై అనుమానం పెంచుకున్న ఓ భర్త ఆమెకో పరీక్ష పెట్టాడు. ఆ పరీక్షేంటో తెలిస్తే నిజంగా అవాక్కవుతారు. అసలు మనం ఏ కాలంలో ఉన్నామనే సందేహం రాక మానదు. సలసల మరిగే నూనెలో చేతులు పెట్టి తన నిజాన్ని నిరూపించుకోవాలని గుండయ్య అనే వ్యక్తి తన భార్యకు సూచించాడు. విషయం తెలుసుకుని గ్రామానికి చేరుకుని ఘటనను ఎంపీడీవో అడ్డుకున్నారు. పూతలపట్టు మండలం తేనేపల్లి పంచాయతీ ఎస్టీ కాలనీలో ఘటన చోటు చేసుకుంది. భార్య విషయమై గ్రామంలో పంచాయతీ పెట్టాడు. గ్రామ ఆచార ప్రకారం ఊరి నడిబొడ్డున అందరి సమక్షంలో మరిగే నూనెలో చేతులు ముంచాలి. చేతులు కాలి బొబ్బలక్కక పోతే గంగమ్మ నిరపరాధి. కాలితే మాత్రం అపరాధం చేసినట్టే. ఈ మూఢ విశ్వాసం ఈనాటిది కాదు.. తరతరాలుగా కొనసాగుతోంది. సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో గౌరీ ఆగమేఘాలపై పల్లెకు చేరుకొన్నారు. ఆ మూఢాచారాన్ని అడ్డుకున్నారు. ఇలా చేయడం తప్పని గ్రామస్తులకు నచ్చ చెప్పారు. గుండయ్యను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు.

## 20 నుంచి చెన్నై-బిట్రగుంట మధ్య రైళ్ల రద్దు..

- విజయవాడ-గుంతకల్ మధ్య రైల్వే లైన్ల మరమ్మతులే కారణం

**విజయవాడ, నవంబర్ 17 :** రైల్వే ప్రయాణికులకు దక్షిణ రైల్వే కీలక సమాచారం అందించింది. ఈ నెల 20 నుంచి 26 వరకు తిరుపతి, బిట్రగుంట వైపు వెళ్లే రైళ్లను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. విజయవాడ, గుంతకల్ మధ్య రైల్వే లైన్ల మరమ్మతుల కారణంగా రద్దు చేసినట్టు వెల్లడించింది. రద్దయిన రైళ్ల వివరాలను పేర్కొంది. నంబర్ 17237 బిట్రగుంట–డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్, 17238 డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్–బిట్రగుంట రైళ్లు ఈ నెల 20 నుంచి 24 వరకు రద్దు చేస్తున్నట్టు దక్షిణ రైల్వే తెలిపింది. ఇక నంబర్ 07659 తిరుపతి–కాట్పాడి, 07582 కాట్పాడి–తిరుపతి స్పెషల్ ప్యాసింజర్, నంబర్ 06417 కాట్పాడి–జోలార్‌పేట, నెం.06418 జోలార్‌పేట–కాట్పాడి మెమూ రైళ్లు కూడా ఈ నెల 20 నుంచి 26 వరకు రద్దవుతాయని పేర్కొంది. మరోవైపు నంబర్ 06411 అరక్కోణం–కడప, 06401 కడప–అరక్కోణం స్పెషల్ మెమూ రైళ్లు కూడా 26 వరకు రద్దవుతాయని తెలిపింది.

**తిరుపతి–విల్లుపురం పాక్షికంగా రద్దు..**

తిరుపతి–విల్లుపురం ఎక్స్‌ప్రెస్, విల్లుపురం–తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్లు పాక్షికంగా రద్దవుతున్నాయని తెలిపింది. నంబర్ 16853 తిరుపతి–విల్లుపురం ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి 26 వరకు తిరుపతికి బదులుగా కాట్పాడి నుంచి బయలుదేరుతుందని రైల్వే వెల్లడించింది. 16854 విల్లుపురం–తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి 26 వరకు తిరుపతికి బదులుగా కాట్పాడి వరకు మాత్రమే నడుస్తుందని తెలియజేసింది.

## బీఆర్ఎస్‌కు ఫిలించాంబర్ మద్దతు

**హైదరాబాద్ సిటీ, నవంబర్ 17 :** బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలిపాలని నిర్ణయించుకున్నట్లు ఫిలించాంబర్ అధ్యక్షుడు రామకృష్ణగౌడ్ పేర్కొన్నారు. పదేళ్లుగా చిత్ర పరిశ్రమకు సహాయ సహకారాలు అందిస్తున్నందున..సినీ కార్మికులందరూ ఈనెల 30న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతునిస్తూ, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. టికెట్ రేట్లు, స్పెషల్‌షో, షూటింగ్ లొకేషన్‌కు అనుమతులు..ఇలా చిత్రపరిశ్రమకు ఏ అవసరం ఉన్నా.. ప్రభుత్వం తరఫున మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసగౌడ్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, పద్మారావుగౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు వెంటనే స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో నటుడు సత్యప్రకాష్, నిర్మాతలు గురురాజ్, సాగర్, కాచం సత్యనారాయణ, రమేష్ నాయుడు, ఈవీఎం చారి, డైరెక్టర్లు బందూక్ లక్ష్మణ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సీతవలసలో తాగు నీరు సమస్య తీర్చిన డా. విష్వక్సేన్



**రణస్థలం, నవంబర్ 18 (జనస్వరం) :** మండలంలోని సీతవలస గ్రామంలో తాగు నీరు సమస్య ఎక్కువ ఉందని ఆ గ్రామ జనసేన నాయకులు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకులు (ఇంచార్జ్) డా విష్వక్సేన్ దృష్టికి తీసుకు రావడంతో స్వంత నిధులతో తాగునీటి సమస్యను తీర్చారు. వివరాల్లోకి వెళ్తే ఆ గ్రామంలో రెండు రోజుల క్రితం పర్యటించి మహిళలు నుంచి వారి కష్టాలను తెలుసుకొని రెండు రోజుల్లో ఈ గ్రామానికి చెందిన అధికార పార్టీ వైస్ ఎంపీపీ, సర్పంచ్ లు సమస్యను పరిష్కరించకుంటే నేనే పరిష్కరిస్తా అని చెప్పారు. నేపథ్యంలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో విష్వక్సేన్ 2వేల లీటర్ల ట్యాంక్ రూ. 18 వేలు ఇచ్చారు. స్థానిక జనసేన నాయకులు మరికొంత మొత్తంతో ఆ గ్రామంలో రెండు వీధులకు పైప్ లైన్‌తో వాటర్ సప్లై ఇచ్చి శుక్రవారం మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల జనసేనఅధ్యక్షులు బస్వ గోవింద్ రెడ్డి, నాయకులు గొర్లె సూర్య, వడ్డాది శ్రీనివాసరావు, లావేరు మండల అధ్యక్షులు దుర్గారావు, కాకర్ల బాబాజీ, అప్పలకొండ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## రాజోలులో జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు



**రాజోలు, నవంబర్ 18 (జనస్వరం) :** మెరకపాలెం జనసేనపార్టీ అధ్యక్షులు గిడుగు సత్య బ్రహ్మాజీ, గిడుగు జయజ్యోతి పెళ్లిరోజు సందర్భంగా వారు ఉచిత తాగునీటి సరఫరా అందించారు. ట్రాక్టర్, డీజల్, డ్రైవర్ జీతం ధన సహయంతో జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత తాగు నీరు అందించారు. గోందిబి దుర్గమ్మగుడి ప్రాంత ప్రజలకు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికీ జనసేనపార్టీ ఆద్వర్యంలో ఉచిత తాగునీరు సరఫరా చేయడం జరిగింది.

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.